# వ్యక్తిగత దూషణలు సరికాదు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి

మొయినాబాద్, ఆగస్టు1 : ప్రజాప్రతినిధులు చట్టసభల్లో వ్యక్తిగతంగా దూషణలు చేయడం సరైనది కాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి పట్ల సబితా రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శించాడని అని ఆయన తీవ్రంగా ఖండించారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో వ్యక్తిగత దూషణలు చేసుకోకుండా ప్రజా సమస్యల పై ప్రభుత్వం చర్చించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మహిళా లోకాన్ని అవమానపరిచినట్టు అని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా ఎమ్మెల్యే సబితారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, బాకారం మాజీ సర్పంచ్ బత్తుల సుధాకర్ యాదవ్, ఖాసీంబౌలి మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు అంజయ్య గౌడ్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు పరమేశ్, మండల కార్యదర్శి షాబాద్ ప్రవీణ్ కుమార్, నాయకులు రామ్ రెడ్డి, ఆలీం పాల్గొన్నారు.



కడ్తాల్ : మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహిస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా



చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు





అక్రమంగా అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులు

# అణచివేత.. అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**ఉవ్వెత్తున నిరసన కార్యక్రమాలు, ధర్నాలు,**
**సీఎం దిష్టిబొమ్మ దహనం**
**ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు**
**ఎమ్మెల్యే సబితారెడ్డికి**
**సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి**
**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నేతలు**

ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా నిర్బంధించారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామంలో నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అనేకమంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించడం సిగ్గుచేటు అన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ని అవమాన పరచడమే కాకుండా ఆమె పట్ల అనుచితంగా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి బే షరతుగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో ప్రజల గొంతు నొక్కాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకొని పార్టీ నాయకులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఎమ్మెల్యే సబితారెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి**

కడ్తాల్ : కాంగ్రెస్ పాలనలో మహిళా ప్రజాప్రతినిధులకు గౌరవంలేదని, అసెంబ్లీలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసంకాదని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. అసెంబ్లీలో మాజీ మంత్రి సబితారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు కించపరచడాన్ని నిరసిస్తూ, గురువారం మండల కేంద్రంలోని హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు సేవ్యానాయక్, వెంకటయ్య, మాజీ ఎంపీపీ సువాలీపంతూనాయక్, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, నర్సింహాగౌడ్, మాజీ ఎంపీటీసీలు రమేశ్‌నాయక్, చంద్రమౌళి, నాయకులు నర్సింహ, బాలకృష్ణ, జమీర్, కృష్ణ, పాండు, వెంకటేశ్, రామచంద్రయ్య, భీమన్, రమేశ్, చందర్, శ్రీను, మల్లేశ్, మహేశ్, అంజి, సాయి, రవి, శ్రీకాంత్, సురేశ్, మల్లేశ్, అమ్జాద్, గోపాల్, కిషన్, జైపాల్, జగన్, నరేశ్, రతన్, సక్రు, కోట్యా, పాండు, శివ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్**

మాడ్గుల : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని సీఎం రేవంత్‌రెడ్డి అవమానించిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మండలంలోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేయాడానికి వచ్చిన నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలోని మాజీ వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, లాలయ్య గౌడ్, రాజు గౌడ్, నిరంజన్, యాదయ్య గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల టౌన్ : సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**చేవెళ్ల టౌన్ :** ఎమ్మెల్యే సబితా రెడ్డిని ముఖ్యమంత్రి విమర్శించడం సరైన పద్ధతి కాదని రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ, మాజీ ఇన్‌చార్జి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆరోపించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని బీజపూర్ –జాతీయ రహదారి పై సీఎం దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నాయకులు దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు నరేందర్రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ప్రసాద్, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ యాదగిరి, మాజీ సర్పంచులు నరహరి రెడ్డి, సులోచన అంజన్ గౌడ్, భాను తేజ, రాజురెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు బ్యాగరి నర్సింహులు, తల్లారం నర్సింహులు, డైరెక్టర్లు తెలుగు వెంకటేశ్, గని, చందు, మాజీ ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్, విఠలయ్య, నాయకులు మాధవ్‌గౌడ్, శేఖర్ రెడ్డి, నాగుల్ రెడ్డి, మాణిక్య రెడ్డి, రాజు, దండు సత్తి, పాండు, మహేందర్, సత్తయ్య, పురుషోత్తం, శేఖర్, ఇమ్రాన్ ఉన్నారు.

**మహిళలను గౌరవించాలి**

షాబాద్ : మహిళలను గౌరవించాలనే సంప్రదాయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పాటించడం లేదని, పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ తిరగబడిన వారిపై కక్షసాధింపు ధోరణికి పాల్పడుతున్నారని షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి తదితర మహిళా ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం షాబాద్ మండల కేంద్రంలోని ముంబాయి–బెంగళూరు లింకు జాతీయ రహదారిపై అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి మహిళలను అవమానపరిచేలా వ్యాఖ్యానించడం సబబుకాదన్నారు. సబితాఇంద్రారెడ్డికి సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్, సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్‌రెడ్డి, మండల కో–ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా, మాజీ సర్పంచులు కేతన, స్వర్ణలత, జయమ్మ, దర్శన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు రమేశ్‌యాదవ్, ముక్రంఖాన్, సుదర్శన్, మధుకర్‌రెడ్డి, సురేశ్‌గౌడ్, రాజేందర్, విశ్వంమాదిగ, సంజీవ, రామచందర్, రాజేందర్‌రెడ్డి, గోపాల్, సుధాకర్, అవిలాశ్‌గౌడ్, హరీశ్, శశాంక్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

**మంచాల :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహుదూర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని అవహేళన చేయడంతో బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు సీఎం దిష్టిబొమ్మల దహన కార్యక్రమాలకు పిలుపునివ్వడంతో పార్టీ నాయకులను ముందస్తుగా గురువారం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచడం సిగ్గుచేటు అన్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్ఎస్ నాయకులు జగన్‌రెడ్డి, బాలరాజ్, మహేశ్ ఉన్నారు.

**ఇబ్రహీంపట్నంరూరల్ :** కందుకూరు మండలం మీర్ఖాన్‌పేట గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా నియోజకవర్గంలోని బీఆర్ఎస్వీ, సీఐటీయూతో పాటు పలు యువజన సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్లకు తరలించటం సహించేది లేదని బీఆర్ఎస్వీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజ్‌కుమార్, బీఆర్ఎస్వీ నాయకులు మడుపు శివసాయి, సీఐటీయు నాయకులు పోచమోని కృష్ణ, బుగ్గరాములు డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు హెచ్చరించారు.



షాబాద్‌లో ఆందోళన చేస్తున్న మాజీ జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

**శంకర్‌పల్లిలో సీఎం దిష్టిబొమ్మ దహనం**

చేవెళ్ల రూరల్ : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసనగా బీఆర్ఎస్ నాయకులు గురువారం శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, పార్సి బాలకృష్ణ, పాపారావు, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏజాస్, శ్రీనివాస్ అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్ పట్టణంలో...**

షాద్‌నగర్‌టౌన్ : సబితారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, మండలాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు నారాయణ, శంకర్, పాండురంగారెడ్డి, శ్రీనివాస్, కిరణ్, శేఖర్, సుధీర్, యాదయ్య, రాఘవేందర్, శరత్‌కృష్ణ, శివ, రాము, నవీన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

**యాచారం :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజక వర్గ ఉపాధ్యక్షుడు మహ్మద్ ఖాజామోయినుద్దీన్ అన్నారు. కందుకూరు మండలం మీర్ఖాన్ పేట సమీపంలోని బేగరికంచెలో గురువారం ఉదయం తెల్లవారు జామునే నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కార్యక్రమంలో వెంకటేశ్, సంపత్, సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, యాదయ్య ఉన్నారు.

# పంటసాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించాలి



జంగారెడ్డిపల్లిలో రైతు వేసిన పత్తి పంటను పరిశీలిస్తున్న ఏవో అరుణకుమారి

ఆమనగల్లు, ఆగస్టు 1: రైతులు పంటసాగులో శాస్త్రీయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ అధికారిణి అరుణకుమారి అన్నారు. గురువారం మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి, శెట్టిపల్లి, చెన్నంపల్లి గ్రామాలలో రైతులు సాగుచేసిన పత్తి, మొక్కజొన్న, జొన్న, వరి పంటలను ఆమె పరిశీలించారు. అనంతరం ఏవో అరుణకుమారి మాట్లాడుతూ వరిలో నారుమడిలో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరా నారుమడికి 2 కిలోల చొప్పున వాడటం వలన 45 రోజుల వరకు కాండం తొలుచు పురుగును అరికట్టవచ్చని అదే విధంగా నాటే ముందు కొసలు తుంచడం వలన పురుగు యొక్క గుడ్లు నివారించవచ్చని రైతులకు సూచించారు. ఆమె వెంట రైతులు పర్వతాలు, బీరయ్య, జంగయ్య, సంతోష పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు

కొత్తూరు, ఆగస్టు 1 : నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవని కొత్తూరు సీఐ నరసింహారావు హెచ్చరించారు. కొత్తూరు మున్సిపాలిటీలోని లాడ్జిలు, దుకాణాలు, పాన్ డబ్బాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలు నిర్వహిస్తున్న యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్సై జి



శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులకు బదిలీలు సహజం



కడ్తాల్, ఆగస్టు 1: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని మక్తమాదారం మాజీ సర్పంచ్ సులోచన, మాజీ ఎంపీటీసీ మంజుల అన్నారు. మండల పరిధిలోని మక్తమాదారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రాజూనాయక్, తలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామానికి బదిలీ కాగా, ఆయన స్థానంలో వెంకట్‌రెడ్డి గ్రామానికి వచ్చారు. ఈ మేరకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజూనాయక్‌ను, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహ, నాయకులు నర్సింహాగౌడ్, గణేశ్, మహేందర్ గౌడ్, జనిల్‌కుమార్, నారాయణగౌడ్, శ్రీనివాసులు, భిక్షపతి, సత్యనారాయణగౌడ్, శ్రీకాంత్‌గౌడ్,బాలరాజు, నరేశ్ గౌడ్, చంద్రు, జానయ్య పాల్గొన్నారు.

### మెదడు వాపు నివారణకు

# వ్యాక్సిన్ తప్పనిసరి



విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది

తుర్కయాంజాల్, ఆగస్టు 1 : మెదడు వాపు వ్యాధి నివారణకు జేఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని కౌన్సిలర్ కవితాశేఖర్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ మండల విద్యాధికారి కె. వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ ను వేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్య, శృతి, ఆశ కార్యకర్త రాణి పాల్గొన్నారు.



# మట్టికుప్పను తొలగించారు..

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 1: 'మట్టికుప్పలు మరించారు' అనే శీర్షికతో గత నెల 24న నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. షాద్‌నగర్ మున్సిపాలిటీ కేశంపేట్‌రోడ్డు నుంచి విజయనగర్‌కాలనీకి వెళ్లే రోడ్డు పక్కనే నూతనంగా అంతర్గత మురుగుకాలువను ఏర్పాటు చేసి అంతర్గత మురుగుకాలువ కోసం తవ్విన మట్టిని రోడ్డుపై వేసి విడిచిపెట్టారు. ఉదయం సమయంలో స్కూల్ వెళ్లే విద్యార్థులు, ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నమస్తే కథనానికి స్పందించిన అధికారులు గురువారం మట్టికుప్పలను తొలగించి శుభ్రం చేయించారు. మట్టికుప్పను తొలగించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పుపై హర్షం

కడ్తాల్, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణ చేపట్టడం అవసరమని దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల, ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జ్యోతయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణ, రాష్ట్ర నాయకుడు రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్, నాయకులు కుమార్, విజయ్, రాజు, యాదయ్య, నారాయణ, శేఖర్, సురేశ్, శ్రీశైలం, గిరి పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి పాండు, ఎమ్మార్పీఎస్ నాయకుడు జంగయ్య తదితరులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సంబురాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్. దయానంద్, మహేష్ పాల్గొన్నారు.



కడ్తాల్ : బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**చేవెళ్ల టౌన్ :** న్యాయానిదే అంతిమ విజయమని చేవెళ్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ గంగి యాదయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తెలిపారు. సుప్రీంకోర్టులో మాదిగల విజయం సాధించిన సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య మాదిగ, మల్లికార్జున మాదిగ, మహేందర్ మాదిగ, సత్యనారాయణ మాదిగ, సంజయ్‌మాదిగ, కృష్ణ మాదిగ, మల్లేశ్‌మాదిగ ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 1 : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో వెంకటమ్మ అన్నారు. మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..మొక్కలు నాటి వాటిని సంరక్షించటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో తిరుపతాచారి, ఎంపీవో లక్‌పతినాయక్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ తదితరులున్నారు.



ముకునూరులో మొక్క నాటుతున్న ఎంపీడీవో

# ఉపాధ్యాయులకు సన్మానం



చేవెళ్ల రూరల్, ఆగస్టు 1 : శంకర్‌పల్లి బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు, చేవెళ్ల మండల పరిధిలోని అల్లవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరళ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జున్ కుమార్, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నవనీత, రంగారెడ్డి, కృష్ణయ్య, సుగుణ, శ్రీను, మల్లేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రం సందర్శన

ప్రైవేటు పాఠశాలలు సైతం విద్యార్థులకు క్షేత్ర స్థాయిపై అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 160 మంది విద్యార్థులు గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామ పంచాయతీ సద్దుపల్లిలోని ఆదర్శ రైతు నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సాగు, సాగు పద్ధతులు, రసాయనాల వినియోగమే లేకుండా సేంద్రియ వ్యవసాయంపై రైతు నాగరత్నం నాయుడు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో పొలాల్లో తిరిగారు.



**- పెద్దఅంబర్‌పేట, ఆగస్టు 1**



అంతర్గత మురుగుకాలువ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ నరేందర్

# అభివృద్ధి పనులు ప్రారంభం

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 1: షాద్‌నగర్ మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులతో మున్సిపాలిటీ మరింత అభివృద్ధి కానుందని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీలోని 4,14వ వార్డుల్లో అంతర్గత మురుగుకాలువ, సీసీరోడ్డు పనులను గురువారం కౌన్సిలర్లు ఆలోనిపల్లి శ్రీనివాస్‌గౌడ్, బచ్చలి నర్సింహ్మాతో కలిసి ప్రారంభించారు. మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో 4వ వార్డులో అంతర్గత మురుగుకాలువ, రూ. 10లక్షలతో 14వ వార్డు సీసీరోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలంగౌడ్, పాండురంగారెడ్డి, రాములు, జావీద్, అప్సర్, మల్లేశ్, హరీశ్, పాషా, స్థానికులు పాల్గొన్నారు.

# అధ్యాపకుడు రవీందర్‌రెడ్డి బదిలీ

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 1: షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సామ రవీందర్‌రెడ్డి గురువారం రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాలకు బదిలీ అయ్యారు. కళాశాలలో ఎనిమిది సంవత్సరాలుగా అధ్యాపకుడిగా విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడం జరిగిందని, కళాశాల అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

**షాబాద్ :** షాబాద్ మండలంలోని సర్దార్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు వనజకు గురువారం పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ గ్రామ మాజీ సర్పంచ్ మునగపాటి స్వరూప, ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు లక్ష్మణ్‌నాయక్, సునీత, పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు, ఉపాధ్యాయులు ఖాజాపాషా, లిఖిత, అనురాధ, విజయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు చంద్రకళ, కమలమ్మ, విద్యార్థులు తదితరులున్నారు.

**షాద్ నగర్ రూరల్ :** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మాజీ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మధురాపూర్ జిల్లా ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే ఉపాధ్యాయులకు గర్వంగా ఉంటుందన్న విషయాన్ని విద్యార్థులు మరువద్దన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు